దిశ రంగారెడ్డి www.dishadaily.com

# ఎస్‌బీఐ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయి కుమార్

దిశ, కుల్కచర్ల : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సేవలు మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయి కుమార్, అధికారులు ముత్యాల జ్ఞాన సుప్రభాత్, జనరల్ మేనేజర్, సతీష్ కుమార్ అన్నారు. గురువారం కుల్కచర్ల పరిధిలోని ఇప్పాయిపల్లిలో ఎస్బీఐ ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం రూ.436లు చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ పొందవచ్చని చెప్పారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం రూ. 20తో 2 లక్షల బీమా సదుపాయం అందుతుందని అన్నారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయి కుమార్

వినోద్ కుమార్, నితిన్ కుమార్, విద్యాధర్, సత్య ప్రసాద్, బానోత్ యాదగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.